ప్రజాశక్తి
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ధర్నాలో పాల్గొన్న కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

- కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి..
- కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని పలువురు నాయకుల పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు రక్షణకు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా జరిగింది. ధర్నా కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేట్‌పరం చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, వామపక్షాలు నాలుగేళ్ల పోరాట ఫలితంగానే ప్రైవేటీకరణ జరగలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విశాఖ ఉక్కుకి రూ.15 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 500 కోట్లు విడుదల చేసినప్పటికీ ఈ రూ.500 కోట్లు మళ్లీ జిఎస్‌టి రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించారన్నారు. విశాఖ ఉక్కుని క్రమేణా మూసివేయాలనే పేరుతో ఉద్యోగులను బదిలీ చేయడం, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు లేకుండా చేయటం, రా మెటీరియల్ రాకుండా చేయడం, ముడి పదార్థాలు అందించకుండా చేయడం వంటి విధానాలతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఈ విధానాలు తిప్పికొట్టడానికే గత నాలుగేళ్ల నుంచి కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విరోచితమైన పోరాటం దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ▶ 2లో

అంతటా లడ్డూపైనే చర్చ..

- ప్రజాసమస్యలు పక్కకుపోయాయా?
- ప్రభుత్వ వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకే అంటున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇప్పుడు ఎక్కడ విన్నా తిరుపతి లడ్డూపైనే చర్చ సాగుతోంది. సామాన్యుడి నుంచి రాజకీయ నేతల వరకూ అందరిలోనూ ఇదే గుసగుస, ఆరోపణలు, ప్రత్యారోపణలతో రెండు పార్టీల నడుమ వేడి రేగుతోంది. ఐదారు రోజులుగా ఇదే చర్చ సాగుతోంది. జిల్లాలో వంద రోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం పేరుతో ప్రభుత్వం సభ నిర్వహించింది. ఆ సభకు హాజరైన చంద్రబాబు లడ్డును కూడా ప్రధానంగా ప్రస్తావించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైసిపి నేతలపై విమర్శలు చేశారు.

జిల్లాలో మంత్రి గొట్టిపాటి, వీరాంజనేయస్వామి ఇద్దరూ లడ్డూపై మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా చేశారని మాజీ ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి టంగుటూరు మండలంలో జరిగిన కార్యక్రమానికి హాజరై ఇదే విషయంపై మాట్లాడారు. అంటే తెలుగుదేశం నేతలు ఇప్పుడు వైసిపి నేతలను టార్గెట్ చేయడానికి ఇదే అంశాన్ని ప్రధానంగా తీసుకున్నట్లు విదితమవుతోంది. దీంతో వైసిపి నేతలు కూడా వివరణలు ఇస్తున్నారు. వంద రోజుల పాలన, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకు తెలుగుదేశం ఆడుతున్న నాటకంగా విమర్శలు చేస్తున్నారు. మరో వైపు జిల్లాకు చెందిన టిటిడి మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి కూడా దీనిపై స్పందించారు. ఘాటుగానే ప్రత్యారోపణలు చేశారు. అంతే కాకుండా దీనిపై విచారణ జరిపించాలని హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం కూడా వేసినట్లు వైసిపి ప్రకటించింది. ఏదేమైనా రెండు పార్టీల నడుమ లడ్డూ లడాయి వాడివేడిగా నడుస్తోంది. ఇక ఇతర పార్టీలు స్పందించాయి. లడ్డు వ్యవహారంపై విచారణ జరిపించాలని సిపిఎం కోరింది. మరోవైపు సిఎం చంద్రబాబు కూడా దీనిపై సిట్ దర్యాప్తు చేయిస్తామని ప్రకటించారు.ఏదేమైనా రాష్ట్రప్రభుత్వం వందరోజుల పాలన ముగిసిన సమయంలోనే లడ్డు వ్యవహారం చర్చకు వచ్చింది. రెండు పార్టీల నడుమ రాజకీయ విమర్శలకు ఇదొక ఎజెండాగా మారింది. నిత్యం దీనిపైనే చర్చ నడుస్తోంది. వాస్తవంగా ఈ వ్యవహారం వల్ల నిజంగానే ప్రజా సమస్యలు పక్కదారి పట్టాయా? అంటే వాస్తవమేనన్న చర్చ కూడా ఉంది. ఏ అంశం ఇంత చర్చలో లేదు. లడ్డు ఇప్పుడు ▶ 2లో

మాట మీద నిలబడే ప్రభుత్వం..

- ఇచ్చిన హామీలను అమలు చేస్తాం..
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

మాట్లాడుతున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని, మాట మీద నిలబడే ప్రభుత్వం తెలుగుదేశం అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం వెలిగండ్లలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వరదలతో విజయవాడ అతలాకుతమైందని, మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 సంవత్సరాలలో వయసులో కూడా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా రాత్రింబవళ్లు పనిచేశారని, ఇటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకటం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ వరద బాధితుల కోసం దేశం నలుమూలల నుండి రూ.135 కోట్ల విరాళాలు సేకరించి వారిని ఆదుకున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వందేనని, అందులో ప్రజలకు ఎటువంటి సందేహం వద్దని తెలియజేశారు. లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 16,500 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అందుకు త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం ఈ ప్రాంతవాసుల నుంచి రూ.18 లక్షలను సేకరించడం ఎమ్మెల్యే గొప్పతనమని అన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవిత ఆశయమైన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నా వంతుగా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి పూర్తి చేయడానికి కషి చేస్తానని తెలిపారు. తన మిత్రుడు, తనతో చదువుకున్న స్నేహితుడిగా మీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ ప్రాంతానికి సమర్థవంతమైన నాయకుడని చెప్పారు. మీ అందరి కష్టనష్టాలు తెలుసని ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేయడమే అతని ఏకైక లక్ష్యమని కొనియాడారు. కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంత్రివర్యుల చొరవతో రిలయన్స్ వారి సహకారంతో కౌలుకిచ్చే రైతులకి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు సుముఖంగా ఉన్న భూమి కలిగిన రైతులు ముందుకు వచ్చినట్లయితే రిలయన్స్ వారు ఆ సహకారం అందిస్తారని తెలియజేశారు. తొలుత వెలిగండ్లలో ఎన్టీ రామారావు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో రూ.కోటీ 87 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. వెలిగండ్లలో రూ.43 లక్షలతో సచివాలయం, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.65 లక్షలతో ఎస్సీ పాలెంలో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. వెలిగండ్ల ▶ 3లో

అధికారపార్టీలో ఆధిపత్య పోరు

రేణింగవరంలో ఉద్రిక్తత 6లో ▶

దెబ్బతిన్న పంటలకు ఆ పరిహారం సరిపోదు..

- నష్టపరిహారాన్ని పెంచాలి
- కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

నీటమునిగిన పంటలను పరిశీలిస్తున్న హరిబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం సరిపోదని, నష్టపరిహారాన్ని పెంచాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు తెలిపారు. మండల కేంద్రం భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు సోమవారం పరిశీలించారు. అలాగే అద్దేపల్లి గ్రామంలో కౌలు రైతులను కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగాణి భూములలో ఒక్కో రైతు 15 నుంచి 30 వేల రూపాయలుగా ఇప్పటికే ఖర్చు చేశారని, కౌలు రైతులయితే దాదాపు 40 నుండి 50 వేల వరకు కౌలుతో సహా ఖర్చు చేశారని చెప్పారు. ఇలాంటి తరుణంలో కేవలం రూ.పది వేలు మాత్రమే అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. వరద ముంపునకు గురైన పసుపు, కంద పంటలకు రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి.. నష్టపోయారని, వీరికి కేవలం రూ.14 వేలు మాత్రమే పరిహారం అందిస్తామనటం సరికాదన్నారు. ఈ పంటలకు కనీసం రూ.50 వేల నుండి రూ.లక్ష వరకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో వరదలకు కోతకు గురై పొలాలకు మరియు మేట వేసిన పొలాలకు ▶ 2లో

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల భవిష్యత్తు విశాఖ ఉక్కుపై ఆధారపడి ఉందన్నారు. ముడి పదార్థాలు సప్లై చేయటం ఉద్యోగులను నియమించటం, మూడు ఫర్నేసులు ప్రారంభించడం వంటి విధానాల అమలు చేయడంతో విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు ధర్నాలో అనేక కార్మిక, రైతు సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతి బాబు, సుబ్బారావు, సిపిఎం నాయకులు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, కంకణాల రమాదేవి, టి.మహేష్, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, కౌలు రైతు నాయకులు వేసుపోగు బాలకోటయ్య, కెవిపియస్ నాయకులు వేసుపోగు మోజెస్, ఏఐటియుసి నాయకులు ఎస్‌డి సర్దార్, సలార్, శ్రీరామ శ్రీనివాసరావు, రెడ్ స్టార్ నాయకులు భీమవరపు సుబ్బారావు, టంగుటూరు రాము, బసవపున్నయ్య, రాంబాబు, ఏఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు యం.యస్.సాయి, దాసరి సుందరం పాల్గొన్నారు.

ఆ పరిహారం సరిపోదు..

(మొదటిపేజీ తరువాయి)

మేత తొలగించుకునేందుకు ప్రభుత్వం కేటాయించిన రూ.18,500 ఏ మేరకు సరిపోవ న్నారు. దానిని మరింత పెంపుదల చేసి రైతులకు ఉపాధి హామీ చట్టం కింద కూలీలను కేటాయించి మేటలను తొలగించుకునేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ముఖ్యంగా వేమూరు, రేపల్లె నియోజకవర్గాలలో పంట పొలాలకు సరైన మురుగు వసతి లేకపోవటం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం మురుగుపారుదలకు ఉన్న తూములను తొలగించి కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని, దీనికి అవసరమైన భూసేకరణ కూడా ప్రభుత్వమే సేకరించాలని సూచించారు. కౌలు రైతులకు రైతుతో సంబంధం లేకుండా ప్రతి పంటకూ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.సత్యనారాయణ, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

అంతటా లడ్డూపైనే చర్చ..

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. జిల్లాలో వంద రోజుల్లో ఏం జరిగిందనే దాని కన్నా లడ్డుపైనే హాట్‌టాపిక్ నడుస్తోంది. అన్ని కార్మిక సంఘాలు విశాఖ స్టీల్‌ప్లాంటు కోసం పోరాటం చేస్తున్నాయి. రెండు పార్టీలకూ ఇది పట్టలేదు. రైతుసంఘాలు మాగాణికి నీరివ్వాలని ధర్నాలు చేస్తున్నాయి. ఈ సమస్య కూడా తెలుగుదేశం, వైసిపికి పట్టలేదు. ఇసుక వ్యవహారం కూడా కొలిక్కి రాలేదు. నిర్మాణదారులు అవస్థలు పడుతున్నారు. దీనిపైనా రెండు పార్టీలకు శ్రద్ధ లేదు. ఇసుక అప్పుడూ ఇప్పుడూ పార్టీలకు ఆదాయంగా మారింది. మరోవైపు సీజనల్ వ్యాధులు చుట్టుముట్టి జనాన్ని అవస్థలు పాలుచేస్తుంటే దీనిపై సమీక్ష కూడా లేదు. వెలిగొండ నిర్వాసితులు ప్రభుత్వం మారినప్పటి నుంచీ పరిహారం కోసం ఎదురుచూస్తుంటే వారి బాధలూ ఎవరికీ పట్టడం లేదు. మార్కాపురం జిల్లా వ్యవహారంపైనా పాలకపక్ష నేతలు కొంతకాలం ఆగాలి కదా? అనే చెబుతున్నారు. కొత్తగా పెన్షన్, రేషన్‌కార్డులు, ఇతర పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం లేదు. అధికారుల బదిలీల ప్రక్రియ పూర్తికానందున శాఖల్లో నిర్లిప్తత కొనసాగుతోంది. నిన్నటివరకూ పాలకపక్ష నేతల మధ్య సమన్వయలోపంతో బదిలీలపై అంతర్గత రగడ సాగుతోంది. లడ్డు దెబ్బకు ఇది కూడా కొంత సద్దుమణిగింది. ఏదేమైనా లడ్డు దెబ్బకు అన్ని సమస్యలూ పక్కకుపోయాయనే చర్చ సాగుతోంది.

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట

O. S. No. 111/2022

Between:

పసుపులేటి శ్రీనివాసరావు ... వాది

మరియు

కొక్కిలిగడ్డ శేఖర్ బాబు ... ప్రతివాది

ప్రతివాది అడ్రస్ :

కొక్కిలిగడ్డ శేఖర్ బాబు, తండ్రి: కొక్కిలిగడ్డ రత్నం, లైన్ ఇన్ స్పెక్టర్, విద్యుత్ శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫీస్, సబ్ స్టేషన్, పొన్నూరు, బాపట్ల జిల్లా.

నా క్లయింట్ పసుపులేటి శ్రీనివాస రావు గారు ప్రాంసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం పై నెంబరు దావాను మీపై దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు దావాను ది. 26-09-2024వ తేదీకు నీకు దావా సమన్లు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరుది. 26-09-2024వ తేదీ ఉదయం 10-30ని:లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు

తుటారం ప్రసాద్, M.A.,L.L.B.

మొవ్వ — న్యాయవాది,నోటరీ-చల్లపల్లి

ది.26-09-2024 — సెల్:940482177.

సవరణ

గ్రామపంచాయతీ అల్లూరు గ్రామం కొత్తపట్నం మండలం ప్రకాశం జిల్లా. ఆర్.సి.నెంబర్ 03/2024 టెండర్ ప్రకటన కొన్ని అనివార్య కారణాలవల్ల 27-09-2024న జరగాల్సిన సీల్డు టెండరు ప్రకటన రద్దు చేస్తున్నట్లు తెలపడం అయినది. మరల ఈ టెండర్లు పత్రికా ప్రకటనద్వారా తెలియజేయునట్లు తెలపడమైనది.

ఇట్లు

గ్రామ సర్పంచ్

గ్రామపంచాయతీ కార్యదర్శి

అల్లూరు.

U/O 21 RULE 66 Of CPC NOTICE

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 32/2019

O.S. No: 4/2016

Between :

1) కొల్లిపర రవీంద్ర రావు (Died) Others .... D.H.R

Vs

లోకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి .... J. D. R

To

లోకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, S/o వెంకటరామిరెడ్డి, R/o లక్కవరం (గ్రామం), తాళ్లూరు (మండలం) ప్రకాశం (జిల్లా)

పై తెలిపిన E.Pలో మీరు J.D.R అయి ఉన్నారు. ఇందులో U/o 21 Rule 66 of CPC నోటీసు ద్వారా కోర్టు వారు పలు పర్యాయములు తెలియజేసినప్పటికీ మీరు సమాధాన పరచనందున శ్రీయుత కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా 26-09-2024 వ తేదికి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు మీరు గాని, మీ తరఫున వకీల్ ద్వారా గాని పైకోర్టు ఎదుట హాజరు కావలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్పు చెదరని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 26-09-2024 — ఇట్లు

గూడాల అంజిరెడ్డి

డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్,

దరిశి.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

ఎ.యస్.నం.9/2023

మధ్యలో

జాగర్లమూడి పేరయ్య మరియు ఇతరులు ...అప్పిలెంట్లు

వర్సెస్

పేర్ల మోహనరావు మరియు ఇతరులు...రెస్పాండెంట్లు

To

R43) బండారు పద్మావతి

D/o పెద్ద కోటయ్య , వయస్సు 55 సం

R/o బండారువారివిధి , ఒంగోలు ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం అనేక పర్యాయములు గౌరవనీయులైన పై కోర్టువారు, కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసును పంపినను, మీకు జారీ కానందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కోర్టువారు తేది:28-08-2024న మీకు నోటీసును ఆర్డరు చేసియున్నారు. కావున తేది : 24-09-2024న మీరు స్వయముగా గానీ, లేదా అడ్వొకేట్ ద్వారా గానీ ఉదయం గం. 10-30 ని.లకు గౌరవనీయులైన పై కోర్టువారి ఎదుట హాజరై పై నెంబరు ఐ.పి.లో మీ అక్షేపణలు తెలుపగలరు. లేని యెడల గౌరవనీయులైన పై కోర్టువారు మీ పరోక్షమున పై ఇ.పి.ని తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

ఒంగోలు — సి.వి.రామక్రిష్ణారావు,

తేదీ : 10-9-2024 — అడ్వొకేట్, ఒంగోలు ప్రకాశం జిల్లా.

శ్రీ కనిగిరి సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

నోటీసు

అండర్ ఆర్డరు 5 రూలు 20 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్

O.S.No.466/2023

దేవిరెడ్డి వెంకట నరేంద్ర మరియు ఒకరు.. వాదులు

మరియు

పాపసాని వీరమ్మ మరియు మగ్గెరులు.. ప్రతివాదులు

టు,

శ్రీమతి పాతకోట సుజాత, భర్త: రఘువీరారెడ్డి, సంతనూతలపాడు గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా – 523225 గారికి

పై నెంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావాసమన్లు పత్రికా ముఖంగా జారీచేసియున్నారు. కావున మీరు తే:15-10-2024 దిన ఉదయం గం. 10.30కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ లాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున నే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 15-10-2024 — యం.వి.విజయకుమార్

వాది తరపు అడ్వకేట్

కనిగిరి, ప్రకాశం జిల్లా.

సెల్ : 9490729398

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.1272/2023

in

O.S. 356/2016

కొడమల విశ్రాంతమ్మ చనిపోయారు మరియు ఆమె వారసులు కూరపాటి నాగమణి మరియు ఒకరు .... వాదులు/పిటిషనర్లు

వర్సస్

ది స్పెషల్ కలెక్టర్, P.S వెలుగోడు ప్రాజెక్టు, L.A. R&R యూనిట్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. A.P మరియు ముగ్గురు ..ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

గంటెన వెంకటయ్య, (చనిపోయారు) అతని వారసులు గంటెన శివకుమారి .. ప్రొపోజుడు రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

టు,

రెస్పాండెంట్ చిరునామా

6వ రెస్పాండెంట్) గంటెన శివకుమారి తండ్రి లేట్ గంటెన వెంకటయ్య, గృహిణి, వయసు సుమారు 46 సంవత్సరాలు, మాదిగ కులం, తురిమెళ్ళ గ్రామం మరియు పోస్టు, కంబం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25వ తేదీ సెప్టెంబర్ నెల 2024సం: లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకొనేది, లేని చో మీ పరోక్షము నందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,

పిటిషనర్ల తరపు అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సెల్ నెం : 9346513649

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : ఒంగోలు

EP No: 47/2023

OS No: 240/2018

సయ్యద్ మహబూబ్ భాషా ... డి.హెచ్.ఆర్

మరియు

బొమ్మిరెడ్డి సుధాకరరెడ్డి ...జె.డి.ఆర్

To

బొమ్మిరెడ్డి సుధాకరరెడ్డి, S/o లేటు వెంకటసుబ్బారెడ్డి, బి.వి.ఎల్ నారాయణ హాస్పిటల్ పడమర వైపున, సంతపేట, ఒంగోలు టౌన్, (మండలం)

అను మీకు పై కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసుల ను పంపియున్ననూ మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తేది 15-10-2024న ఉదయం 10:30 నిమిషాల కు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియ జేసుకోనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

ఉడుతా రవికుమార్

డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 1012/2023

in

O.S. 356/2016

కొడమల విశ్రాంతమ్మ చనిపోయారు మరియు ఆమె వారసులు కూరపాటి నాగమణి మరియు ఒకరు .. వాదులు / పిటిషనర్లు

వర్సస్

ది స్పెషల్ కలెక్టర్, P.S వెలుగోడు ప్రాజెక్ట్, L.A. R&R యూనిట్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. A.P మరియు ముగ్గురు .. ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

గంటెన వెంకటయ్య, (చనిపోయారు) అతని వారసులు గంటెన శివకుమారి ..ప్రొపోజుడు రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

టు,

రెస్పాండెంట్ చిరునామా

6వ రెస్పాండెంట్) గంటెన శివకుమారి తండ్రి లేట్ గంటెన వెంకటయ్య, గృహిణి, వయసు సుమారు 46 సంవత్సరాలు, మాదిగ కులం, తురిమెళ్ళ గ్రామం మరియు పోస్టు, కంబం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25వ తేదీ సెప్టెంబర్ నెల 2024 సం: లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకొనేది, లేని చో మీ పరోక్షమునందు పిటిషను విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,

పిటిషనర్ల తరపు అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సెల్ నెం. 9346513649

ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP NO : 46/2022

బక్క ఖూన్సీ రాణి మరియు ఇతరులు ...పిటిషనర్లు

మరియు

సిద్దికి అల్తాఫ్ మరియు ఇతరులు ..రెస్పాండెంట్లు

To

సిద్దికి అల్తాఫ్, తండ్రి రియజ్, వయస్సు 25 సంవత్సరాలు, డోర్ నెంబర్ 6-51,పద్మావతి పాలెం, పొదిలి టౌన్, ప్రకాశం జిల్లా.

అను నీవు పై కేసులో ఒకటో రెస్పాండెంట్ అయి ఉండి ఎన్నిసార్లు కోర్టు వారి నుండి నోటీసులు జారీ చేసినను, నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయునది ఏమనగా పైకేసు వాయిదా తేది 22-10-2024 అయిఉన్నందున ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టుకు మీరు గానీ మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల మీ పరోక్షంలో కేసు విచారణ జరుగును అని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు — ఇట్లు

నాగిశెట్టి మోహన్‌దాస్

పిటిషనర్ల తరుపు న్యాయవాది

ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.754/2022

in

O.S. 356/2016

కొడమల విశ్రాంతమ్మ చనిపోయారు మరియు ఆమె వారసులు కూరపాటి నాగమణి మరియు ఒకరు ....వాదులు / పిటిషనర్లు

వర్సస్

ది స్పెషల్ కలెక్టర్, P.S వెలుగోడు ప్రాజెక్ట్, L.A. R&R యూనిట్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. A.P మరియు ముగ్గురు ....(ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

గంటెన వెంకటయ్య, (చనిపోయారు) అతని వారసులు గంటెన శివకుమారి ..ప్రొపోజుడు రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

టు,

రెస్పాండెంట్ చిరునామా

6వ రెస్పాండెంట్) గంటెన శివకుమారి తండ్రి లేట్ గంటెన వెంకటయ్య, గృహిణి, వయసు సుమారు 46 సంవత్సరాలు, మాదిగ కులం, తురిమెళ్ళ గ్రామం మరియు పోస్టు, కంబం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25వ తేదీ సెప్టెంబర్ నెల 2024సం: లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకొనేది, లేని చో మీ పరోక్షము నందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,

పిటిషనర్ల తరపు అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సెల్ నెం : 9346513649

దావా సమను

U/or 5R 1&5 C.P.C.

కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 180/2021

కోట వెంకట కృష్ణ చైతన్య ... వాది

V/s

గుండపనేని వెంకటేష్ ... ప్రతివాది

To,

గుండపనేని వెంకటేష్, S/o సుబ్బారావు, వయసు 30 సంవత్సరములు, వ్యాపారం వలస జీవనం, నివాసం: గార్ల పేట గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా గారికి.

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు చేసి యున్నారు. గనుక మీ కాక్షేపణలున్నచో తేది : 03-10-2024 ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని ప్లీడర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్మల్ని ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// BY ORDER OF CORT //

కనిగిరి

తేదీ : 23-9-2024

వాయిదా తేదీ : 3-10-2024 — ఇట్లు

పాశం పిచ్చయ్య

వాది తరపు అడ్వకేట్

కనిగిరి, ప్రకాశం జిల్లా

సెల్ : 9441088667

పరిసరాలను పరిశుభ్రత..అందరి బాధ్యత

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఐటిసి బంగారు భవిష్యత్ సెర్చ్ సంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల కలెక్టరేట్ లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అక్కడ మాట్లాడుతూ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నా రని, ప్రజలు అందరూ కూడా భాగస్వామ్యం కావాలని చెప్పారు.

సెల్ఫీపాయింట్‌లో కలెక్టర్ వెంకటమురళి

వైద్యసేవలను పర్యవేక్షిస్తున్న మెడికల్ ఆఫీసర్ సంధ్య

ఎంసిహెచ్‌లో స్పెషలిస్ట్ వైద్యసేవలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని మాతాశిశు వైద్యశాలలో జిజిహెచ్‌కు చెందిన స్పెషలిస్ట్ వైద్యులతో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఇఎన్‌టి, డెర్మటాలజీ వైద్యసేవలందించారు. ఉచితంగా రక్తపరీక్షలు చేయడంతో పాటు మందులు కూడా అందజేశారు. కార్యక్రమంలో ఎంసిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, జిజిహెచ్ జనరల్ మెడిసన్ డాక్టర్ రాజేశ్వరి, ఆర్థోపెడిక్ డాక్టర్ జి.రవికుమార్, ఇఎన్‌టి డాక్టర్ షామిని, డెర్మటాలజీ డాక్టర్ శైలజ, డాక్టర్ శృతి, ఎంసిహెచ్ వైద్యులు లియు హుల్లమ్, ప్రియాంక, సిబ్బంది జ్యోత్స్నరాణి, పున్నారావు, సౌమ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

విజయవాడకు నిత్యావసరాలు పంపిస్తున్న స్కూల్ యాజమాన్యం

విజయవాడ వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-చీరాల

చీరాల మరియంపేటలోని సెయింట్ ఆన్స్ స్కూల్ ఆధ్వర్యంలో విజయవాడ సింగ్ నగర్ లోని వరద బాధితులకు రూ.3 లక్షలా 45 వేల విలువ కలిగిన నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, కొత్త బట్టలు, టవల్స్ ను సోమవారం లారీలో తరలించారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకారంతో వరద బాధితులకు సహాయం చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జీనా జేవియర్, కరస్పాండెంట్ ఎల్లా ట్రెసా తెలిపారు. కార్యక్రమంలో పిఇటిలు బి ధనుంజయ, విజయ నిర్మల, పరిమళ, సురేష్, యన్ సీసీ ఇన్స్ట్రక్టర్ జి గోపినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజాశక్తి మద్దిపాడు

మద్దిపాడు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు పుట్టినరోజు, షష్టిపూర్తి వేడుకలను కుటుంబసభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ హాజరయ్యి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గరటయ్య హాజరయ్యి శాలువాతో సత్కరించారు. కుటుంబ సభ్యులు, నాయకులు ఆధ్వర్యంలో నాగేశ్వరరావు కేక్ కటింగ్ వేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో మండల అధ్యక్షులు జయంత్ బాబు, స్థానిక నాయకులు, నాగులుప్పలపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న బీఎన్

లాభసాటి వ్యవసాయానికే 'పొలం పిలుస్తోంది'

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తోంది అని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. పొలం పిలుస్తోంది.. పోస్టర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేర చేయడం, తక్కువ పెట్టుబడి,అధిక ఉత్పత్తి ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించడం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించటం, రైతులు నైపుణ్యాన్ని పెంపొందేలా చేసేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి

మానవత్వాన్ని చాటుకున్న మెప్మా ఆర్‌పీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మెప్మా రిసోర్స్‌పర్సన్స్ మానవత్వాన్ని చాటుకున్నారు. చనిపోయిన ఓ రిసోర్స్‌పర్సన్ బిడ్డలకు అండగా నిలిచారు. నగరంలోని 28వ డివిజన్ లాయర్‌పేట శ్రీ సాయి మణికంఠ మహిళా సమాఖ్యకు రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్న పులిచెర్ల శాంతి గత కొద్ది రోజుల కిందట గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యతో కిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. తరువాత నాలుగు రోజులుకు ఈ ఏడాది జూలై 30వతేదిన బ్రెయిన్ స్ట్రోక్‌తో అకాల మరణం చెందారు. చాలా పేద కుటుంబానికి చెందిన శాంతికి ఇద్దరు పిల్లలు. భర్త పిల్లలను సరిగా పట్టించుకోడని బతికున్నప్పుడు శాంతి సహచరుల వద్ద బాధపడేది. ఈ విషయన్ని శాంతి సహచరులు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఆయన రూ.5 వేలు తన వంతు సాయంగా శాంతి పిల్లల కోసం కేటాయించారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మెప్మా సిటి మిషన్ మేనేజర్ కొండయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్‌లు ఎవరితోచినంత వారు డబ్బులు కేటాయించారు. అలా అందరూ మానవత్వాన్ని చాటుకోగా రూ.2 లక్షలు సమకూరాయి. ఆ నగదును శాంతి పిల్లలు పులిచర్ల కార్తికేయ, పులిచర్ల లేఖన పేరుమీద చెరో లక్ష రూపాయలను కోర్టు సెంటర్ యూనియన్ బ్యాంకులో పిల్లల అమ్మమ్మ నామినిగా 10 సంవత్సరాలు కాలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఆ బాండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, డిఆర్ఓ శ్రీలత చేతులుమీదుగా శాంతి పిల్లలకు అందజేశారు. మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మెప్మా సిబ్బందిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో మెప్మా పిడి రవికుమార్, సిటి మిషన్ మేనేజర్ కొండయ్య, సిఓలు రవీంద్ర, సుబ్బారావు, మరియమ్మ, రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, రత్నకుమారి, మైమున్నిసా, మాధవి, సుజారాణి, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

చిన్నారులకు బాండ్లు అందజేస్తున్న కలెక్టర్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి..

ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం బాపట్ల జిల్లా లోని విద్యార్థుల సమస్యలపై బాపట్ల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాను తేజ,నితిన్ మాట్లాడుతూ,. విద్యారంగంలో అనేక సమస్యలతో విద్యార్థులు సరైన వసతి గహాలు లేక చార్జీలు పెంచకపోవడం వలన సరైన పోషక ఆహారం అందక త్రైమాసిక ఫీజులు కట్టలేక చదువుకోవాలని ఆశ ఆలోచన ఉన్నప్పటికీ చదువుని కొనసాగించలేక కొందరు విద్యార్థులు ఇళ్లకే పరిమితం అయిపోతున్నారన్నారు.అనేక ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గురువా శ్రీను, ఆనంద్, కష్ణ, నరేంద్ర, గోవర్ధన్, గణేష్, గిరి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కె శరత్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-చీరాల

సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలని కోరుతూ బ్లాక్ డే కార్యక్రమంలో భాగంగా సిఐటియు చీరాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టాక్సీ స్టాండ్ యూనియన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు చీరాల పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడుతూ కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కును, ఉమ్మడిగా బేరసారాలు ఆడుకునే హక్కును కాలరాసిందన్నారు. కార్మికులను తొలగించినా అడగటానికి లేదన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ బోనస్ ఇవ్వాల్సిన పరిస్థితి లేకుండా ఈ చట్టాల్ని మార్పు చేశారన్నారు. ఈ చట్టాలు వెనక్కి తీసుకునే దాకా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలన్నారు. సిఐటియు అధ్యక్షుడు ఎన్ బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఈ దుర్మార్గపు చర్యలను సమైక్య పోరాటాల ద్వారా మాత్రమే ప్రతిఘటించగలమన్నారు. చట్టాలు వెనక్కి తీసుకునే వరకు నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శవనం మోజేష్, నాగిరెడ్డి వెంకట్ సురేష్, ఆంజనేయులు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

చీరాల కమిషనర్‌గా అబ్దుల్ రషీద్

ప్రజాశక్తి-చీరాల

చీరాల నూతన మున్సిపల్ కమిషనర్ గా అబ్దుల్ రషీద్ రానున్నారు. ప్రస్తుతం కమిషనర్‌గా వున్న చక్రవర్తి తన మాతశాఖకు బదిలీ అయ్యారు. చీరాలకు బదిలీ పై వస్తున్న అబ్దుల్ రషీద్ వెంకటగిరి మున్సిపాలిటీ నుంచి చీరాల వస్తున్నారు.

కమిషనర్ అబ్దుల్ రషీద్

మాట్లాడుతున్న వరలక్ష్మి

29వ డివిజన్‌లో స్వచ్ఛత హి సేవ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ, ఇది మంచి ప్రభుత్వం వార్డు సభలను సోమవారం 29వ డివిజన్‌లో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రాజాపానగల్ రోడ్డు-2, కొణిజేడు బస్టాండ్ సచివాలయాలలో సచివాలయ సిబ్బంది 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు సభ జరిగింది. కార్యక్రమంలో స్వచ్ఛత హి సేవ, ఇది మంచి ప్రభుత్వం లక్ష్యాలను వివరించారు. ప్రజల నుంచి సమస్యలపై అర్జీలన స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, తెలుగుదేశంపార్టీ నాయకులు పోతంశెట్టి దుర్గాప్రసాద్, గుంజి విజయలక్ష్మి, ఎండ్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

'మీ కోసం' అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టపట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. ఇందులో మొత్తం 346 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్. శ్రీలత పాల్గొన్నారు.

మాట మీద నిలబడే ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

మండలంలోని రైతులు పండ్ల తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కానీ వీరికి ప్రధానమైన సమస్య విద్యుత్ సమస్య ఉంది. లోవోల్టేజ్ కరెంటు సరిగా ఉండకపోవడంతో ఈ విషయాన్ని శాసనసభ్యులు మంత్రి దష్టికి తీసుకెళ్లారు. మరపగుంట్ల, ఇమ్మడి చెరువు, కంకణంపాడు గ్రామాల్లో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరగా అందుకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సానుకూలంగా స్పందించారు. త్వరలో ఈ మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అర్జున్‌నాయక్, ఆర్డీవో జాన్ ఇర్విన్, తహశీల్దార్ సువర్ణ, ఎంపీడీవో రామచంద్రరావు, రంగా కష్ణ, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు శ్యామలకాశిరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, చల్లా సురేంద్రబాబు, బీర వెంకటేశ్వర రెడ్డి, రావి శ్రీనివాసులు, మీనిగా కాశయ్య, అక్కి శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల మాయాజాలం

మాట్లాడుతున్న ఎంపిపి సుశీల

మండలాభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి - రేపల్లె

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి పెనుమాల సుశీల కోరారు. ఎంపిపి పెనుమాల సుశీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శివపార్వతి మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లోనున్న పనులను అధికారులు వెంటనే పూర్తి చేయించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించి గ్రామాల అభివద్ధికి తోడ్పడాలన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు, గ్రామసభలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి ఎప్పట శికప్పుడు సమాచారాన్ని కార్యాలయానికి అందజేయాలన్నారు. అనంతరం శాఖల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసరావు, వైఎస్ ఎంపిపి రావు నెప్రహూ లక్ష్మి కుమారి. ఇఒఆర్‌డి మల్లికార్జున రావు కోఆప్షన్ సభ్యుడు షేక్ ఫరీద్, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

- ఆన్‌లైన్‌లో ఒకరి భూమి మరొకరి పేరుతో నమోదు
- లబోదిబో మంటున్న బాధితుడు

తాము తలుచుకుంటే ఏదైనా చేయగలమని నిరూపించారు ఆ రెవెన్యూ అధికారులు. ఒకరి భూమిని మరోకరి పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. భూమి లేని వారి పేరు మీద భూమి ఉన్నట్లుగా చూపించారు. భూమి ఉన్నవారికి లేనట్లుగా చేశారు.

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు మండలం తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన చుండూరి ఆదర్శకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన కౌలు రైతు నాదెండ్ల రామాంజనేయులు పేరుతో నమోదు చేశారు. చుండూరు శ్రీనివాసరావుకు ఆయన తండ్రి వెంకటాద్రి, తల్లి హనుమాయమ్మ ద్వారా సర్వే నెంబర్ 213 లో ఒకఎకరా 25 సెంట్లు భూమి సక్రమించింది. ఆ భూమిని శ్రీనివాసరావు కుమారుడైన చుండూరి ఆదర్శ పేరుతో నాలుగేళ్ల క్రితం రిజిస్టర్ చేశాడు. రెవెన్యూ అధికారులు ఆదర్శ పేరుతో పట్టాదారు పాస్ పుస్తకం కూడా మంజూరు చేశారు. అప్పటి నుంచి ఆదర్శ పంటలు సాగు చేసుకుంటున్నారు. తన పేరుతో ఈ క్రాప్ నమోదు చేయించుకుంటున్నారు. పొలాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి ప్రతి ఏటా పంట రుణం తీసుకుంటున్నాడు. వారం రోజుల క్రితం బ్యాంకు లోనూ రెన్యూవల్ చేయించుకునేందుకు బ్యాంకు వద్దకు వెళ్లాడు. బ్యాంకు మేనేజర్ వన్ బి, అడంగల్ తీసుకురమ్మన్నాడు. దీంతో వన్ బి, అడంగల్ కోసం మీసేవ దగ్గరికి వెళ్లగా చుండూరి ఆదర్శ పేరుతో ఉన్న భూమికి వన్‌బి ,అడంగల్ రావడం లేదు. (943)ఖాతా నెంబరు కూడా రద్దు చేసినట్లు ఉందని చుండూరు శ్రీనివాసరావు తెలిపారు. గత సంవత్సరం తూర్పు కొప్పెరపాడులో భూముల రీ సర్వే జరిగిందని, ఆ సమయంలో అప్పటి తశీల్దార్ పద్మావతి , అప్పటి విఆర్ఒ పరశురామిరెడ్డి, గ్రామ సర్వేయర్ కలిసి డబ్బుకు కక్కుర్తి పడి ఈ దురాగతానికి పాల్పడ్డారని శ్రీనివాసరావు ఆరోపించాడు. తమ భూమిని కౌలుకు తీసుకుంటున్న నాదెండ్ల రామాంజనేయులు పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, ఇది అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ భూమి తనదని చెప్పడానికి నాదెండ్ల రామాంజనేయులు వద్ద ఎలాంటి ఆధారాలు లేవని శ్రీనివాసరావు చెప్పారు. రెవెన్యూ అధికారుల మాయాజాలం కారణంగా తమ బ్యాంకు రుణం రెన్యువల్ చేయించుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆన్‌లైన్‌లో రామాంజనేయులు పేరును తొలగించి ఆదర్శ పేరుతో నమోదు చేయాలని శ్రీనివాసరావు కోరారు.



భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు

చుండూరి శ్రీనివాసరావు

పేదల సంక్షేమమే ధ్యేయం

మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను సమర్థంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చారు. రేపల్లె పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతోందన్నారు. సంక్షోభంలోనూ అభివద్ధి... సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం, ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పింఛను రూ.3000 నుంచి రూ. 4000 పెంచినట్లు తెలిపారు. వికలాంగుల పింఛను రూ.3000 నుంచి రూ .6000 పెచ్చినట్లు తెలిపారు. 28 వర్గాలకు చెందిన 65, 18, 496 మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మంచి చేసే నిర్ణయాలతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్నికల హామీల అమలుపై తొలి సంతకాలతో సిఎం చంద్రబాబు పాలన ప్రారంభించారన్నారు. ఐదు కీలక హామీలను ఇప్పటికే అమలు చేశారని చెప్పారు. నిరుద్యోగుల కోసం 16,347 పోస్టులతో మెగా డిఎస్‌సిని ప్రకటించినట్లు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. అన్నా క్యాంటీన్ల ను పునరుద్ధరించినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాల హామీల్లో భాగంగా దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పథకాలను అమలు చేస్తామన్నారు. అక్టోబర్ నెల నుంచి రాష్ట్రంలో కొత్తగా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సలిగల రాజశేఖర్ బాబు, ఆర్‌డిఒ హేలా షారోన్, తహశీల్దారు శ్రీనివాసరావు, కమిషనర్ సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రామారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, నాయకులు, తాత ఏడుకొండలు, సుబ్రమణ్యం, ధర్మ తేజ, సాయి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

చెరుకుపల్లి : ఇచ్చిన హామీలు నెరవేర్చి సంక్షేమ పరిపాలన అందిస్తున్న మంచి ప్రభుత్వం ఇది అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కనగాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛనును పెంచినట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రకర్ జైన్, రేపల్లె ఆర్‌డిఒ హేలా షారోన్, మండల ప్రత్యేక అధికారి తమ్మాజీరావు, జనసేన నియోజక వర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేమూరు : కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని అమర్తులూరు మండలం ఎలవర్రు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైసిపి ప్రభుత్వం హయాంలో నాశనమైన వ్యవస్థలన్నిటినీ గాడిని పెట్టి రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తామన్నారు. యువతకు చదువుతోపాటు ఉద్యోగ భరోసా కల్పిస్తామన్నారు. ఐటి రంగాన్ని అభివద్ధి చేసి రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు,పాల్గొన్నారు.

వేటపాలెం : పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రలో కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,437 పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సిని ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శర్మ, తహశీల్దారు పార్వతి, ఐసిడిఎస్ అసిస్టెంట్ సిడిపిఒ సుచిత్ర, పంచాయతీరాజ్ డిఇ స్వర్ణ శేషయ్య కందేటి రమణ, ఉపసర్పంచి దంతం వెంకట సుబ్బారావు, నాసిక వీరభద్రయ్య, ఎఇ విశ్వనాథం పాల్గొన్నారు

యద్దనపూడి : మండల పరిధిలోని అనంతవరం, యద్దనపూడి గ్రామ సచివాలయాల వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యద్దనపూడిలో సర్పంచి వలేరు రేణుకా బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం 100 రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కష్ణ కుమారి, తహశీల్దారు రవి కుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, రాణి, సిబ్బంది కిషోర్, అలేఖ్య, నాయకులు నాగేశ్వరరావు, తారక పాల్గొన్నారు.

అద్దంకి : మండల పరిధిలోని మణికేశ్వరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ పాలనలో వందరోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి,ఈసువలి, లగ్గిశెట్టి అంజయ్య, మౌలాలి,మందా మాథ్యూస్,కరిముల్లా, దావీదు,కాలేషా, అజ్మతుల్లా,మందా రవి, రాంబాబు ,మందా రూబేను, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరలుఉ పాల్గొన్నారు.

వేటపాలెంలో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య

అద్దంకిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

యద్దనపూడిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వెలిగొండ ప్రాజెక్ట్ టిడిపితోనే సాధ్యం

సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం..

ఓల్టేజ్ సమస్యకు చెక్ పెట్టేలా సబ్ స్టేషన్లు

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పామూరులో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-కనిగిరి

వెలుగొండ ప్రాజెక్ట్‌ను తెలుగుదేశం పార్టీ హయాంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరి నియోజకవర్గంలో పర్యటించారు. చాకిరాల పంచాయతీలో రూ.3 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగంపై ముఖ్యంగా బోర్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆర్డీఎస్ స్కీమ్ కింద రూ.70 కోట్లతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విద్యుత్ లైన్ తెగి మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కును మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందచేసారు.

పామూరు: ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తక్కువ చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వారికి ఉపాధి కల్పించడమే మా లక్ష్యం అని అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరుస్తానని సభ ముందు హామీ ఇచ్చారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల దాతల సహకారంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, బైరెడ్డి జయరామిరెడ్డి బోయల నారాయణరెడ్డి, డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, ఎం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్: రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రేగులచెలక ప్రజలు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి అర్జీలు అందజేశారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. 15 రోజులలో వెబ్ ల్యాండ్‌ను పునరుద్ధరించాలని తహసీల్దార్ మంజునాధరెడ్డిని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు. రెవిన్యూ సమస్యలపై 57 అర్జీలు, గృహ నిర్మాణానికి 41, ఇంటి స్థలాల కోసం 23, మరుగు దొడ్ల నిర్మాణం కోసం 14 అర్జీలు వచ్చినట్లు కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు.

పనులు పర్యవేక్షిస్తున్న కాట్రగడ్డ రమణయ్య

త్వరితగతిన పూడికతీత పనులు

ప్రజాశక్తి-చీమకుర్తి

కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో అగ్రహారం మేజరు కాలువ జంగిల్ క్లియరెన్స్ మరియు పూడికతీత పనులు చురుకుగా సాగుతున్నాయి. చెట్లు పెరిగి, కాలువ పూడిపోయి నీరు పారుదల కాక ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో రైతుల కోరిక మేరకు కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా హనుమంత రావులు దాదాపు 3 కి.మీ మేర కాలువ పనులు చేపట్టడానికి ముందుకొచ్చారు. గత నాలుగు రోజులుగా పనులు నిరాటంకంగా సాగుతున్నాయి. చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య పూడికతీత పనులు పర్యవేక్షిస్తున్నారు.

మద్యం బాబుల ఆగడాలు అరికట్టండి

కలెక్టర్‌ను వేడుకున్న ఆలకూరపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం పరిధిలోని ఆలకూరపాడులో అక్రమంగా మద్యం విక్రయాలు జరగకుండా చూడాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటాన్ని అరికట్టాలని ఆలకూరపాడు గ్రామస్థులు గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆలకూరపాడులో రోడ్డు పక్కనే ఉన్న అరుగుల మీద కూర్చొని మద్యం తాగుతూ మహిళలను అసభ్యంగా చూస్తున్నారని వారు తెలిపారు. టంగుటూరు పోలీసు స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందనా లేదని కలెక్టరుకు తెలిపారు.


పూజలు నిర్వహిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఉగ్ర

నారాయణస్వామి ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు

ప్రజాశక్తి-సిఎస్ పురం

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ముందుగా ఆలయ పూజారులు మంత్రి, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, యారవ శ్రీనివాసులు, నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, జావా సుబ్బయ్య, శేఖర్, పాలపర్తి నారాయణరావు, రామకష్ణంరాజు, వెంకటాద్రి, బొబ్బూరి రమేష్, కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.

సబ్ జైలు సందర్శన

ప్రజాశక్తి - గిద్దలూరు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యాంబాబు పట్టణంలోని సబ్‌జైల్‌ను సందర్శించారు. ఆయన ఖైదీలతో మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం పొందే అర్హతలు ఉన్నాయని, అలాగే బెయిల్ అప్లికేషన్ వేసుకునే హక్కు కూడా ఉందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించడానికి ఉచితంగా న్యాయవాదిని కూడా మండల న్యాయాధికార సేవాసంస్థ నుండి పొందవచ్చని తెలిపారు. న్యాయమూర్తులు గాని, జైలు న్యాయ సహాయ క్లినిక్ ద్వారా గాని, న్యాయవాది ద్వారా గాని సబ్‌జైల్‌ను సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుపుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ యు.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్.అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-వెలిగండ్ల

తన తండ్రి పేరు మీద శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మండలంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం వెలిగండ్లలో శ్యామల కాశిరెడ్డి ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామల కాశిరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేయటం ముఖ్యంగా పేద విద్యార్థులకు సహాయం అందించటం, ప్రతి ఏడాది చలివేంద్రాలు ఏర్పాటుతోపాటు దేవాలయాలకు శాశ్వత కట్టడాలు కట్టించడం వంటి పనులు చేపట్టడం ఆయన సేవకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి ఆదుకోవాలి

ప్రజాశక్తి -కనిగిరి

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి పేదలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు కనిగిరి సబ్ రిజిస్ట్రార్‌ను బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భూముల కొనుగోలు స్కీం కింద పీసీపల్లి మండలం మెట్లవారిపల్లి కోదండరాంపురంలో 22 మంది దళితులకు భూమి కొనుగోలు పథకం ద్వారా ప్రభుత్వం 44 ఎకరాలు పంపిణీ చేశారన్నారు. ఈ భూముల్లో ఆరు బావులు తవ్వించి, భూముల అభివృద్ధికి కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనఖా పెట్టుకొని లోన్లు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు పంచిన భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. 2023 వరకు ప్రభుత్వం దగ్గర తాకట్టులో ఉన్న భూములను అదే ఆఫీసులో 2010లో ఎలా రిజిస్టర్ చేశారని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి పేదల భూములను పేదలకు దక్కేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల చిన్న బాలయ్య, ఎర్రగుంట్ల పెద్ద బాలయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజన పథకం ప్రారంభం నాటి నుంచి తాము పని చేస్తుండగా ప్రస్తుతం తమను తొలగిస్తామంటూ కొద్దిమంది నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు వారు వాపోయారు. కోమటిగుంట్ల పాఠశాలలో భోజన పథకం నిర్వాహకులకు గత రెండు సంవత్సరాల నుంచి జీతం వెయ్యి రూపాయలు మాత్రమే అకౌంట్‌కు జమ చేస్తున్నారని, మిగిలిన అమౌంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిలంపాడు, నల్లమడుగుల, చెన్నపనాయుని పల్లి పాఠశాలల్లో వంట షెడ్లు ఏర్పాటు చేయించాలని, వడ్డెపాలెం, కృష్ణంనాయునిపల్లిలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు అర్జీని ఎంఈవో కొండారెడ్డికి అందజేశారు. ఐద్వా నాయకురాలు ఊసా రాజ్యలక్ష్మి సంఘీభావం తెలియజేశారు.

ఎంఈవోకి అర్జీ అందజేస్తున్న కార్మికులు

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గిద్దలూరు

స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాల విద్యార్థులు కరాటేలో ప్రతిభ చూపారు. కర్నూలు పట్టణంలోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన 6వ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కటా మరియు కుమితే విభాగాలలో బంగారు, కాంస్యం, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జెవీ నారాయణ, డైరెక్టర్ చైతన్య పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ షాషావలి మరియు అధ్యాపక బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జంకె వెంకటరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

ప్రజాశక్తి -కనిగిరి

మాజీ ఎమ్మెల్యే , వైసీపీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అనారోగ్య కారణాల వలన హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం ఆయనను కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌లు పరామర్శించారు. ఆరోగ్యపరంగా త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని పార్టీ పరిస్థితులపై ఆయనతో చర్చించారు.

అధికార పార్టీలో ఆధిపత్య పోరు

- మట్టితోలకం సందర్భంగా బయటపడ్డ విభేదాలు
- పురుగుల మందు తాగిన నాగిరెడ్డి
- ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు
- రేణింగవరంలో ఉద్రిక్తత

వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగిరెడ్డి

పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

ప్రజాశక్తి - పంగులూరు

అధికారం చేతికి వచ్చి వంద రోజులు పూర్తికాకముందే అధికార పార్టీలో ఆధిపత్య పోరు మొదలైంది. సొంత పార్టీలోనే ఓ గ్రూపుపై మరో గ్రూపు ఆధిపత్యం చెలాయించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు నిరసన వ్యక్త మవుతోంది. అధికారులు ఓ గ్రూపుకు ప్రాధాన్యత నిస్తున్నారని, తమకు ప్రాధాన్యత నివ్వడం లేదని ఓ గ్రూపు వారు విమర్శిస్తున్నారు. రేణింగవరం గ్రామంలో సోమవారం జరిగిన ఓ ఘటన ఇందులోని భాగమే. ఎదుట పురుగుమందు తాగటం సంచలనం రేపింది.

రేణింగవరం గ్రామానికి టిడిపి నాయకుడు ఎల్లాల నాగిరెడ్డి, ఆయన సోదరుడు ఎల్లాల ఓబుల్ రెడ్డి కొత్త ఇంటిని నిర్మిస్తున్నాడు. అందులో భాగంగా ఇంటికి మట్టితోలెందుకు నాగిరెడ్డి ట్రాక్టర్లు పెట్టి గ్రామానికి చెందిన ఊర చెరువు నుంచి మట్టి తరలిస్తున్నారు. ఎస్ఐ వినోద్ బాబు మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు, ప్రొక్లెయిన్‌ను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. చెరువు నుంచి మట్టి తరలించడానికి అనుమతి లేదని ఎస్ఐ తెలిపారు. పోలీసులు తమ ట్రాకర్లను అడ్డుకోవడానికి మరో గ్రూపు చెందిన నాయకుడే కారణమని నాగిరెడ్డి భావించాడు. దీంతో మనస్తాపానికి చెందిన నాగిరెడ్డి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుమందు తాగాడు. పోలీసులు, గ్రామస్తులు నాగిరెడ్డిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్ తరలించారు.

అనంతరం నాగిరెడ్డి వర్గీయులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరారు. తమ నాయకుడు పురుగుమందు తాగడానికి కారణం గ్రామంలోని మరో నాయకుడే కారణమని ఆరోపించాడు. ఇటీవల బోరెడ్డి ఓబుల్ రెడ్డి మనుషులు 250 ట్రక్కుల మట్టిని ఊర చెరువు నుంచి తరలించినట్లు తెలిపారు. అయితే నాగిరెడ్డి మట్టి తోలుకోవడం ఇష్టం లేక ఓబుల్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎస్ఐ వినోద్ బాబును వివరణ కోరగా అనుమతి లేకుండా ఊర చెరువు నుంచి మట్టి తరలిస్తున్నట్లు గుర్తు తెలియని ఫోన్ తనకు సమాచారం అందించినట్లు తెలిపారు. తాను విషయాన్ని తహశీల్దారు దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపాడు. ట్రాక్టర్లు, ప్రొక్లెయిన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయాలని తహశీల్దారు సూచించినట్లు తెలిపారు. తహశీల్దారు ఆదేశాల మేరకు తాను ప్రొక్లెయిన్, ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామస్తుల ఆందోళన

రెండు గ్రూపుల మధ్య చెలరేగిన విభేదాలు ఎటు దారి తీస్తాయోనని రేణింగవరం గ్రామస్తులు భయ పడుతున్నారు. 1996లో గ్రామంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన పోరు 8 హత్యలకు దారి తీసిందని, దీంతో గ్రామం ఎంతో నష్టపోయిందని, సుమారు 30 మంది జైలుకు జీవితం అనుభవించారని వారు చెబుతున్నారు. ఇప్పుడు జరిగిన ఈ ఘటన ఎంత దూరం పోతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'పొలం పిలుస్తోంది' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- వేమూరు

పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధుల పొలంబాట, పంటల సాగుపై చర్చలు నిర్వహించాలని సూచించారు. రైతులకు ఆధునిక, వ్యవసాయ, సాంకేతిక సమాచారాన్ని, పరిజ్ఞానాన్ని చేరువ చేయ టానికి పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు. కార్యమ్రంలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం, తక్కువ పెట్టుబడి,అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించడం తదితర కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె, ఎడిఎలు లక్ష్మి, విజయబాబు, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు, అమతలూరు, చుండూరు మండలాల వ్యవసాయ అధికారులు జి. మీరయ్య, ఆర్.వెంకటేశ్వరరావు, సిహెచ్.సునీత, .లోకేశ్వరి,బి. ఆదాం బాబు, ఎ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ : మంత్రి

ప్రజాశక్తి - రేపల్లె

జగన్‌మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి జరగలేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ విమర్శించారు. స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాష్ట్రం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉందన్నారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని రాజధాని నిర్మించి రాష్ట్రాన్ని అభివద్ధి చేయాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కషి చేశారని గుర్తు చేశారు. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి అబద్ధాలు, మాయ మాటలతో ప్రజలను మోసం చేసినట్లు తెలిపారు.రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేసి ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తీసుకువచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సలిగల రాజశేఖర్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జిపి. రామారావు, జనసేన పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, ధర్మ తేజ, సాయి పాల్గొన్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-అద్దంకి

దేవాలయాలు, దుకాణాలు, ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని సోమవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి కొంత సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కృష్ణయ్య తెలిపారు. అద్దంకి సమీపంలోని కొంగపాడు డొంక వద్ద సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామానికి చెందిన నిందితుడు తన్నీరు మధుబాబును అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. నిందితుడు చెడు వ్యసనాలకు బానిసై గత కొంతకాలంగా మార్టూరు, జె.పంగులూరు, సంతమా గులూరు, ఒంగోలు, కనిగిరి,ఇంకొల్లు,బల్లికురవ,అద్దంకి ,చీమకుర్తి పోలీస్ పరిధిలోని దేవాలయాలు, ఇతర ప్రాంతాలు, దుకాణాలు, ఎవరూ లేని ఇళ్లల్లో చొరబడి విలువైన వస్తువులను అపహరించి వాటిని అమ్మికొని వచ్చిన డబ్బులతో జల్సా చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై పోలీసు స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలోపోలీసు ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక బండ్లు స్వాధీనం

ప్రజాశక్తి- వేటపాలెం

ఇసుక తరలిస్తున్న 8 టైర్ బండ్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు రామన్నపేట ఇసుక క్వారీ నుంచి 8 టైర్ బండ్లకు ఇసుక నింపుకుని తరలిస్తుండగా స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల సమీపంలో చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ వాటిని స్వాధీనం చేసుకొని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలిస్తుండే తమకు సమాచారం అందించాలన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న నాయకులు

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వరద ప్రభావిత ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎ.జాకబ్, జిల్లా ఉపాధ్యక్షులు శివరామ కష్ణ, కుటుంబరావు , ఎస్టేట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : నేటి విద్యార్థులే రేపటి సమాజానికి భావి భారత పౌరులని, కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ఎంఇఒ-2 సుధాకర్ రావు తెలిపారు. మండల పరిధిలోని గోపాలపురం ఎంపిపిఎస్ పాఠశాలకు గ్రామానికి చెందిన ఎర్ర కోటి స్వాములు కుమారుడు గోపాలకష్ణ రూ. 25 వేల విలువైన చేతి రాత పుస్తకాలు, ఇతర సామగ్రిని ప్రధానోపాధ్యాయుడు బి.వి రత్నం, పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్మన్ మల్లవరపు ఆదిలక్ష్మి సోమవారం వఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- వేమూరు

మండల పరిధిలోని చావలి గ్రామానికి చెందిన బేతపూడి జ్ఞాన సుందర్రావు సోమవారం అనారోగ్యంతో మతి చెందాడు. ఈవిషయం గురించి గ్రామానికి చెందిన కనపాల రాంబాబు ద్వారా ఎంపిటిసి దున్న తిరుపతి బాబుకు సమాచారం అందించారు. ఆయన ఈ విషయాన్ని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైకేపల్లి శాలెం రాజు దష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సాలెం రాజ్ మతుడి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు కొక్కొలిగడ్డ రాఘవలు, బందెల సురేషు, పెరవలి మస్తాన్, ఉప్పల ఇర్మియా, రామగిరి జోగులు, బందెల కోటేశ్వరరావు, కనపాల కోటేశ్వరరావు చేతు మీదుగా మృతుడు జ్ఞాన సుందర్రావు భార్య మల్లేశ్వరికి అందజేశారు.

నివాళులర్పిస్తున్న మంత్రి రవికుమార్

శ్రీనివాసరావుకు మంత్రి నివాళి

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిడిపి నాయకుడు, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏల్చూరు శ్రీనివాసరావు (45) ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సోమవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో మాజీ ఎంపిపి సన్నేబోయిన ఏడుకొండలు, గాలెయ్య, నక్కా వెంకటేశ్వర్లు, వెంకట్రావు, కొనికి శ్రీనివాసరావు ఉన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి- అద్దంకి
మండల పరిధిలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గురవయ్య అధ్యక్షతన విద్యార్థులకు సోమవారం ఆటల పోటీలకు నిర్వహించారు.అండర్-14, అండర్-17 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమేమని తెలిపారు. చదువుతో పాటు ఆటల పోటీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆటలతో మానసిక వికాసం, శరీర దారుఢ్యం పెంపొందు తుందన్నారు. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. అండర్-14, 17 విభాగాల్లో బాల, బాలికలకు అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్,యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్ఎంసి ఛైర్మన్ చెరుకూరి రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శేఖరరావు, చీరాల అసెంబ్లీ నియోజకవర్గ క్రీడల సమన్వయ కర్త సీతాదేవి, మండల క్రీడా సమన్వయ కర్త నాగేశ్వరరావు , స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకిలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

చెరుకుపల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న

భట్టిప్రోలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు టిఎం. రావు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అండర్-14, అండర్ 17 విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి డివి. లలిత కుమారి, జడ్‌పిటిసి ఉదయభాస్కరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 నీలం దేవరాజ్, గ్రామ ఉపసర్పంచి బూర్లె రాంప్రసాద్, పాఠశాల హెచ్ఎం .రామ కోటేశ్వరరావు, కరస్పాండెంట్ మల్లికార్జునరావు, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : క్రీడలతో విద్యార్థులలో పోటీతత్వం అలవడుతుందని ఎంఇఒ టి. నవీన్‌కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఇఒ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల ద్వారా శారీరక, మానసిక దఢత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-అద్దంకి
భారతమాత దాస్య శంఖలాను విడిపం చడానికి తన జీవితాన్ని తణప్రాయంగా త్యాగం చేసిన వ్యక్తి భగత్ సింగ్ అని విశ్రాంత ఉపాధ్యాయుడు నిమ్మరాజు నాగేశ్వరరావు పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పి ంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సిక్కు జాతికి చెందిన సర్దార్ సింగ్, విద్యావతికౌర్ దంపతులకు పాకిస్తాన్‌లోని ఫైసలాబాదులో 1907 సెప్టెంబరు 27న భగత్ సింగ్ జన్మించినట్లు తెలిపారు. దేశంలో బ్రిటిష్ ప్రభుత్వ అరాచకాలను చూసి చిన్నతనం లోనే భగత్ సింగ్ బాధపడే వారన్నారు. యూరోపియన్ విప్లవాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. మార్క్సిస్టు పట్ల ఆకర్షితులై చిన్నతనంలోనే మార్క్సిస్ట్, ఎంజిల్స్, లెనిన్ విధానాలను చదివినట్లు తెలిపారు. చిన్న వయసులోనే హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో నాయకుడిగా ఎదిగినట్లు తెలిపారు. తర్వాత హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఇన్ అసోసియేషన్‌గా మార్పు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారిపై కాల్పులు జరిపినందుకు భగసింత్‌ను అరెస్టు చేసిన బ్రిటిష్ ప్రభుత్వం 1931మార్చి 23న తీరినట్లు తెలిపారు. చిన వయస్సులో భగసింత్ సింగ్ ప్రాణత్యాగం చేశారన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - రేపల్లె
రక్త దానం ప్రాణ దానం తో సమానమని శ్రీఎబిఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి చంద్ర కుమార్ అన్నారు. ఎన్‌సిసి, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారం రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందడుగు వేయాలన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ రక్త నిధి కేంద్రంలో రక్తం నిల్వలు పూర్తిగా క్షీణించిన నేపథ్యంలో ఎన్‌సిసి క్యాడెట్లు మరియు కళాశాల విద్యార్థులు రక్తం దానం చేందుకు ముందుకు రాలన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులు

అర్జీలు పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రేపల్లె
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను ప్రత్యేక దష్టితో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆర్‌డిఒ హేలా షారోన్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా వేదికలో ఏడు అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. నగరం మండలం సిరిపూడి గ్రామం నుంచి అప్పికట్ల చంద్రావతి మరియు ఐదుగురు రైతులు కలిసి తమ పంట భూమి ప్రక్కన చెరువులు తవ్వడం వల్ల పంటల సాగు చేసుకుందుకు వీలుపడటం లేదని సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. అదేవిధంగా నగరం మండలం పెదమట్లపూడి గ్రామానికి చెందిన తాడేపల్లి మంగమ్మ మరియు ఐదుగురు రైతులు కలిసి తమ పంట భూములు ప్రక్కన చెరువులు తవ్వడం వల్ల పంటలు సాగు కావడం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆర్‌డిఒ అర్జీ అందజేశారు. 28 వార్డులో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఒక అర్జీ, రేపల్లె మున్సిపల్ పార్క్ వద్ద తోపుడుబండ్ల నియంత్రణ మరియు పార్కులోని మురుగు కాలువలో పూడిక తొలగించాలని ఒక అర్జీ, నగరం మండలం పెద్దపల్లి గ్రామం ద్వారా గ్రూపులో జరిగిన అవకతవకలను పై విచారణ జరిపించాలని కోరుతూ ఒక అర్జీ ఇచ్చారు. కొల్లూరు మండలం తోకలవానిపాలెంకు పుల్లపాటి చిట్టెమ్మ గ్రామకంఠంలోని తనకు సంబంధం చిన భూమి ఆక్రమణకు గురైందని, పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేసింది. రేపల్లె మండలం మోళ్లగుంటకు కొల్లాటి సాయినాథ్ తమ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.

అర్జీ స్వీకరిస్తున్న ఆర్‌డిఒ

కుర్చీలు అందజేస్తున్న దాతలు

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి- అద్దంకి
విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. అద్దంకి పట్టణంలోని నంబూరి వారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో ఆర్‌జెడి ఉబ్బా దేవపాలన చరణ్‌పాల్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు అవసరమైన ఐదు కుర్చీలు, రెండు జింక్ ర్యాకులు, కూలింగ్ వాటర్ క్యాన్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మురళీదేవికి సోమవారం అందిం చారు. ఈ సందర్భంగా చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం సంపాదించిన శరణ్ పాల్ తన తొలి వేతనంతో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గంగాధర్ రావు, చుండూరి మురళి సుధాకర్ రావు, మల్లాది శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సంధిరెడ్డి శ్రీనివాసరావు, గణపతి, బోడపాటి సుబ్బారావు, అలహరి హరి ప్రసాద్, అన్నంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-చెరుకుపల్లి
టిడిపి రేపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్, సీనియర్ నాయకులు పి. కుమారస్వామిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కుమారస్వామిని ఆయన గృహంలో మంత్రి సత్య ప్రసాద్ పరామర్శి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాత ఏడుకొండలు, గూడపాటి శ్రీనివాసరావు, వీరంకి శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- అద్దంకి
విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఎస్‌కె. ఖాదర్‌బాషా తెలిపారు. సింగరకొండ లోని కెఆర్‌కె డిగ్రీ విద్యార్థులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తెలిపారు. అద్దంకి పట్టణంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని, అవగాహన పెంచుకొని ప్రమాదాలను అరికట్టాలని కోరారు. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని తెలిపారు. హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచరించారు. .అనంతరం భవానీ సెంటర్ లో వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - రేపల్లె
ఎరువులు ఎంఆర్‌పి ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయబాబు అన్నారు. మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల యజమానులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఎరువులు దుకాణం వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బోర్డుపై స్టాక్, ధరల వివరాలను నమోదు చేయాలన్నారు. రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందులకు తప్పకుండా రసీదులు తీసుకోవాలన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- అద్దంకి
స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. సత్యనారాయణ, వైద్యులు డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్‌కిరణ్, డాక్టర్ ప్రదీప్తి, డాక్టర్ అవినాష్, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వేమూరు : వేమూరులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద వైద్యశిబిరం నిర్వహించారు. పారిశుధ్య విభాగంగా కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయబాబు, తహశీల్దారు సుశీల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందిస్తున్న రెడ్‌క్రాస్

- జిల్లా అధికారులు జీవితకాల సభ్యులుగా చేరండి
- కలెక్టర్ తమీమ్ అన్సారీయా పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రెడ్ క్రాస్ సంస్థ ఉత్తమ సేవలు అందిస్తుందని, జిల్లా అధికారులు జీవితకాల సభ్యులుగా చేరాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. సోమవారం మీకోసం సమావేశ మందిరంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రక్త కొరత తీర్చేందుకు అంతర్జాతీయ స్థాయి బ్లడ్ బ్యాంకు నడుపుతున్నారని , స్వచ్ఛంద రక్త దాన శిబిరాల్లో యువకుల వద్ద నుండి సేకరించిన నాణ్యమైన రక్తాన్ని సరఫరా చేస్తున్నారన్నారు. ఇటీవల రెడ్ క్రాస్ అధ్యక్ష హెూదాలో రెడ్ క్రాస్ ప్రాంగణాన్ని, బ్లడ్ బ్యాంకు ను సందర్శించానన్నారు. జిల్లా అధికారులందరు రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకొని శాఖలోని వారందరిని సభ్యులుగా చేర్చి రెడ్ క్రాస్ సేవలను విసతపరచాలని కోరారు రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వం కేవలం పదకొండు వందలు మాత్రమేనని తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.ప్రకాష్ బాబు, కార్యదర్శి, స్టెప్ సిఈఓ లోకేశ్వరరావు, రెడ్ క్రాస్ ఏఓ కాంద్ర సుధాకర్ పాల్గొన్నారు.

వ్యాయామ టీచర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

కలెక్టర్‌కు పివిఆర్ బాలికల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

చేయని తప్పుకు అకారణంగా సస్పెన్షన్‌కు గురైన పివిఆర్ బాలికల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి జోస్నదేవిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆపాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సోమవారం మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినితిపత్రం అందజేశారు. క్రమశిక్షణ విషయంలో విద్యార్థులను కాస్త గట్టిగా మందలించారనే కారణంతో ఒకరిద్దరు ఇచ్చిన ఫిర్యాదుతో వ్యాయామ ఉపాధ్యాయురాలిని అన్యాయంగా ఇటీవల సస్పెండ్ చేశారని వివరించారు. గత 12 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఆమె పివిఆర్ బాలికల పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దారని, విద్యార్థుల్లో ఉన్న క్రీడాశక్తిని వెలికితీసి ఎన్నో బహుమతులు సాధించి పెట్టారని కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే విషయంలో పీఈటి మేడం ముందుంటారని, అలాంటి మేడంను అక్రమంగా సస్పెండ్ చేయడం సరికాదని వివరించారు. పిఈటి లేని కారణంగా పాఠశాలలో విద్యార్థులకు నష్టం జరుగుతోందని వివరించారు. వెంటనే వ్యాయామ ఉపాధ్యాయురాలిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి, చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్జీలు పునరావృతం కాకుండా

శాశ్వత పరిష్కారం చూపాలి..: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడి

అర్జీలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి 89 మంది ఫిర్యాదుదారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని ఇచ్చిన అర్జీలను పరిశీలించి, వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు, బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నిధులు మంజూరైతే రైతు ఖాతాలకు జమ

జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజాశక్తి కథనానికి స్పందన

జిల్లాలో 2023-24 రబీ సీజన్‌లో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే రైతు ఖాతాలకు జమ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. 'రబీ నష్టపరిహారం ఏదీ?' శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా వ్యవసాయ అధికారి స్పందించారు. ప్రకాశం జిల్లాలో 2023-2024 రబీ సీజన్ లో కరువు పరిస్థితులతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించటానికి 29713.4 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బ తిన్నాయన్నారు. 36147 మంది రైతులుని బాధితులుగా గుర్తించి వీరికి 29.4 కోట్లు పరిహారం ఇవ్వాలని అంచనాలు తయారుచేసి కలెక్టర్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు నివేదికలు పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే రైతుల ఖాతాలకు జమ చేయబడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారు.

కార్మిక వ్యతిరేక

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి..

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, ఆశాలు..

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం బాపట్లలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చ చేయకుండా నేరుగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చడం దుర్మార్గమని, దీనివల్ల కార్మిక హక్కులు హరించబడతాయ న్నారు. రాష్ట్రంలో భారీ పరిశ్రమమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడానికి దుర్మార్గమైన కుట్రని అమలు చేస్తుందని, స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో నడపాలని స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూడా పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల గా పని చేస్తున్న అంగన్‌వాడి ,ఆశ , మిడ్ డే మీల్స్, మెడికల్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ 26 వేలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శరత్, ఆశావర్కర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి

అధికారులు అధిక ప్రాధాన్యతనివ్వాలి..

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా అధికారులు

ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు అధిక ప్రాధాన్యత చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలినవి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పీజీఆర్‌ఎస్ లో 146 అర్జీలు నమోదయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పీజీఆర్‌ఎస్ కు ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 191 అర్జీలు పునరావతం అయ్యాయన్నారు. పరిష్కారంలో నాణ్యత లోపించడంతోనే పునరావతం అవుతున్నాయని అధికారులను హెచ్చరించారు. పీజీఆర్‌ఎస్ పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలనుంచి సంతప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈనెల 30వ తేదీన జిల్లాస్థాయి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చామన్నారు. స్కానింగ్ చేసిన వెంటనే 11 రకాల ప్రశ్నలు ప్రత్యక్షం అవుతాయని, తద్వారా తమ సూచనలను ఆన్ లైన్ లో పొందుపరచవచ్చని వివరించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల కొరకు స్వర్ణాంధ్ర విజన్ ప్రచార పత్రాలు ఉంచాలని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ క్యూ ఆర్ కోడ్ పత్రాలు సచివాలయాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరవేయాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర' మిషన్‌లో భాగస్వాములవ్వండి

- క్యూఆర్ కోడ్ ద్వారా సలహాలను పంచుకోండి - కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

స్వర్ణాంధ్ర 2047 మిషన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలని, క్యూఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు, సలహాలను పంచుకోవాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్థానిక మీకోసం సమావేశ మందిరంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దష్టి సారిస్తూ 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని తెలిపారు. నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని, ఈ బహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకుంటామన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం - డిజిటల్ సూపరిపాలన, వాతావరణ ప్రాధాన్యతగా అభివద్ధి విధానం, సాంకేతికతతో కూడిన అందుబాటులో వైద్యం, నైపుణ్యం పెంపుదల వంటి అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.